


'స్వీట్ రాస్కెల్స్' ప్రస్తావన లేకుండా రవిగారి ఏ కథ గాని, ఏ నవల గాని సాగదు. వాళ్ల అల్లరి చిల్లరి చేష్టలు, ఆకతాయితనాలు, ఆరిందాతనాలు, కొన్ని కొన్నిసార్లు ప్రదర్శించే అతి తెలివితేటలు రవి గారి రచనల్లో విభిన్న రూపాల్లో సజీవ చైతన్య రూపాల్లో దర్శనమిస్తుంటాయి.

సుందరంకి రవిగారి రచనలంటే చాలా ఇష్టం. 'స్వీట్ రాస్కెల్స్'గా ప్రసిద్ధికెక్కిన బాలు- ప్రీతి అంటే మరింత ఇష్టం. అవి పాత్రలు కావు- సజీవ రూపాలని సుందరం విశ్వాసం. అదే విశ్వాసంతో ఓసారి రవిగారికి ఓ ఉత్తరం రాశాడు సుందరం

'నేను వైజాగ్ వస్తున్నాను. మీ స్వీట్ రాస్కెల్స్‌ని చూడాలని వుంది' అని.

'తప్పకుండా రండి చూద్దురుగాని' అని జవాబు వచ్చింది.

అప్పట్నుంచి సుందరానికి మహా ఆత్రుతగా వుంది. ఎప్పటికి వెళ్లి చూసేద్దామా అని. ఈమధ్య రవి గారి రచన 'జీవన స్వర్గం' అన్న నవలొకటి చదివాడతను. ఆ నవల చదువుతుంటే అసలు స్వర్గం ఎక్కడో లేదు. మనిషి జీవితంలో.. సంసారిక జీవనంలో.. పిల్లల పోషణలో.. వాళ్ళను తీర్చిదిద్దడంలో వుందని చక్కగా చెప్తాడు రవి.. చదువుతున్నంతసేపు పాఠకుడికి మన చేతుల్లో వున్న స్వర్గాన్ని మనమే జారవిడుచుకుంటున్నాం.. ఇంటిని ఇలా దిద్దుకుంటే వేరే స్వర్గాలెందుకు అన్పించక మానదు.

సుందరం వైజాగ్ వెళ్ళాడు. ఆఫీసు పని ముగిసిన వెంటనే రచయిత గారింటికి బయల్దేరాడు. ఆత్రుతగా స్వీట్ కిడ్స్‌ని చూడాలని.

అది రవిగారి డ్రాయింగ్‌రూమ్. అందంగా నీట్‌గా వుంది. డ్రాయింగ్ రూమ్‌లో పెద్ద ఆయిల్ పెయింటింగ్ ఇద్దరు పిల్లలది. ఓ పాప, బాబు. ముద్దులు



మూటగట్టే ముఖాలతో.. అమాయిక చూపులతో చాలా బావుంది.

'సార్ మీ స్వీట్ కిడ్స్‌ని ఓసారి చూడాలని వుంది' ఆత్రుత నణుచుకోలేక అడిగాడు సుందరం.

'చూస్తున్నారుగా' సుందరం పెయింటింగ్‌ని దీక్షగా చూస్తుండడం గమనించి అన్నాడు రవి.

'పెయింటింగ్ కాదు సార్. ఆ చైతన్య రూపాల్ని .. మీ పిల్లల్ని' కొంచెం భావోద్వేగంతో అన్నాడు సుందరం.

'సారీ.. మిస్టర్ సుందరం. నాకు పిల్లల్లేరు. నా రచనలకు ఇన్స్పిరేషన్ ఆ స్వీట్ రాస్కెల్స్ మాత్రమే' అంటూ పెయింటింగ్ వైపు చూపించాడు రవి.

ఆశ్చర్యంగా చూశాడు సుందరం రవివైపు. అతని జీవన స్వర్గంలో దాగున్న విషాదం సుందరాన్ని కుదిపేసింది.

ఆయన హిందీ



సయీఫ్‌ఖాన్ హిందీ అభ్యాసం ఆయన మాస్టారు పీకలమీద కొచ్చింది. ఇతగాడికి వుచ్చారణ రాదు. ఆయనకు ఓపికలేదు. చివరికోరోజు సయీఫ్‌ఖాన్ లెవల్లో అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడేసి గుడ్‌బై అంటూ వెళ్లిపోయాడట. ఇతనికి హిందీ ఏమీ తెలియదు గాని ఆయనకి ఇంగ్లీష్ వచ్చింది. అది సంగతి.

అద్భుత సిద్ధ ఉంగరం ఉచితం




మా ఈ మహిమాన్విత ఉంగరాన్ని ధరించుటవల్ల లేదా దగ్గర ఉంచుకున్నా కూడా మీ సమస్త కోర్కెలు తీరగలవు. మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ వశమవగలరు, పరీక్షలయందు ఉత్తీర్ణత, కోర్టు వ్యవహారములందు జయము, వ్యాపారము నందు అధిక లాభములు, కోరుకున్న వివాహము, ఋణ విముక్తి, ఉద్యోగ ప్రాప్తి, అన్ని వ్యవహారములందు జయము, శత్రువుల నాశనము మొదలగునవేకాక అన్ని సమస్యలూ తీరిపోగలవు. మీ పేరు, రాశి, జన్మనక్షత్రము వ్రాస్తూ, మీకోరిక ఏమిటో తెలియజేస్తూ ఉచిత ఉంగరమున కొరకై మా ఆశ్రమమును సంప్రదించగలరు.

KAMRUP ASHRAM (I.A.)
**LAL BIGHA (GAYA)**